# పాఠం 4 పాఠాన్ని ఆచరణలో పెట్టండి

► యేసు బోధనా శైలి గురించి మీకు ఇప్పటికే తెలిసిన విషయాలు ఆలోచించండి. ఆయనను గొప్ప బోధకునిగా చేసిన మూడు లేక నాలుగు లక్షణాలను గుర్తించండి. ఇప్పుడు మీరు నేర్చుకున్న ఉత్తమ బోధకుని గురించి ఆలోచించండి. ఆ వ్యక్తిని గొప్ప బోధకున్ని చేసిన మూడు లేక నాలుగు లక్షణాలు గుర్తించండి. వీటిలో ఎన్ని లక్షణాలు ఈ రెండింటిలోను ఉన్నాయి?

► మీరు బోధిస్తున్న వాళ్ల గురించి ఆలోచించండి (అధికారికంగా లేక అనధికారికంగా). పోరాటాల్లో ఉన్న విద్యార్థిపై దృష్టిపెట్టండి. ఈ విద్యార్థి అవసరాలు తీర్చడానికి ఎలాటి ఆచరణాత్మక పనులు చేయగలరో జాబితా చేయండి.

► మీరెప్పుడైనా, నిదానంగా నేర్చుకునే విద్యార్థులను విడిచిపెట్టాలనే శోధనను ఎదుర్కొన్నారా? వాళ్లు మీ బోధకు స్పందించనప్పుడు నిరుత్సాహానికి గురైయ్యారా? ప్రధాన బోధకుని సహనం మీరు బోధించేవాళ్ల పట్ల ఎలా చూపించగలరు?

► ప్రేమించడానికి కష్టంగా అనిపించే విద్యార్థి గురించి ఆలోచించండి. బహుశా మీ నాయకత్వాన్ని ప్రతిఘటించే సిబ్బంది కావచ్చు. మిమ్మల్ని విమర్శించే సంఘ సభ్యుడు కావచ్చు. ఇలా ప్రార్థించడం మొదలుపెట్టండి, "దేవా, ఈ వ్యక్తిని ప్రేమించటం కష్టం, కాని నీవు వారిని ప్రేమిస్తున్నావని తెలుసు. నీ నేత్రాల ద్వారా వారిని చూడ్డానికి నాకు సహాయం చేయండి. యేసు తన శిష్యుల్ని ప్రేమించినట్లుగా నేను వారిని ప్రేమించడానికి సహాయం చేయండి."

► మీకు మళ్లీ బోధనా అవకాశం వచ్చినప్పుడు, పాఠం లక్ష్యాలు బోర్డుపై విద్యార్థులకు కనబడేటట్లు రాయండి. లక్ష్యం తేటగా, సులభంగా అర్థమయ్యేట్లుగా చూడండి. పాఠం మొదలుపెట్టే ముందుగా లక్ష్యాన్ని పరిచయం చెయ్యండి. పాఠం ముగింపులో. "మన లక్ష్యం సాధించామా?" అని విద్యార్థుల్ని అడగండి.

► మీ విద్యార్థులు నేర్చుకుంటున్న వాటిని ఆచరించడానికి అవకాశం ఇవ్వండి. మీరు యౌవ్వన పాస్టర్లకు శిక్షణ ఇస్తుంటే, వాళ్లకి ప్రసంగించే అవకాశం, రోగులను దర్శించే అవకాశం లేక అవిశ్వాసితో సువార్త పంచుకునే అవకాశం ఇవ్వండి. వాళ్లు ఆ పని చేసిన తర్వాత, వాళ్ల పరిచర్యను మూల్యంకనం చేయండి, మెరుగుపడడం కోసం కొన్ని సలహాలు ఇవ్వండి, వాళ్లు సాధించిన కొన్ని విషయాలను ప్రస్తావించి వాళ్లని ప్రోత్సహించండి.

► మీరు మీ బోధనా విధానంలో సున్నితంగా ఉన్నారా? పాఠాన్ని బోధించే కనీసం రెండు పద్ధతులు ప్రణాళిక చేయండి. ఒకవేళ మీరు సహజంగా ఉపన్యాసం ఇచ్చేవారైతే, ఉపన్యాసం లేకుండా చర్చ లేక కార్యాచరణ ఆధారంగా పాఠాన్ని

ప్రణాళిక చేయండి. ఒకవేళ మీరు పవర్ పాయింట్ లేక ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే, విద్యుత్ శక్తి ఉపయోగించకుండా పాఠాన్ని ప్రణాళిక చేయండి.

► మీరు బోధించేటప్పుడు సృజనాత్మకంగా ఉన్నారా? గలతీయులకు 6:7-8 పై పాఠం సిద్ధపరచండి. విత్తటం మరియు కోయడమనే సూత్రం గురించి విద్యార్థులు లోతుగా ఆలోచించేలా ప్రశ్నలు సిద్ధపరచండి. ప్రశ్నలు సిద్ధపరచిన తర్వాత, మరిన్ని అదనపు ప్రశ్నల కోసం క్రింద సూచనలు/ఫుట్ నోట్స్ చూడండి.

► మీ తరగతిలో విద్యార్థులందరిలో భిన్నంగా నేర్చుకునే విద్యార్థి ఉన్నాడా? విద్యార్థి ప్రభావవంతంగా నేర్చుకోవడానికి మీరెలా సహాయపడగలరు?

► మీరు తదుపరి పాఠం కోసం సిద్ధపడుతుండగా, మీరు బోధిస్తున్న సూత్రాన్ని విద్యార్థులు ఆచరణలో పెట్టేటట్లుగా కార్యాచరణ సిద్ధం చేయండి.

► మీరు పాఠం కోసం సిద్ధపడుతుండగా, మీ ప్రపంచం మీ విద్యార్థుల ప్రపంచం మధ్య దూరం గురించి ఆలోచించండి. ఈ విద్యార్థులతో సంబంధం ఏర్పాటు చేసుకోండి. మీ విద్యార్థుల ఆసక్తులతో పాఠాన్ని అనుసంధానం చేసే మార్గాలు వెదకండి.

► మీరు మీ విద్యార్థుల్ని ప్రేమిస్తున్నారా? అంతే ముఖ్యంగా, మీరు వాళ్లని ప్రేమిస్తున్నారని వాళ్లకి తెలుసా? దేవుడు మీకిచ్చిన విద్యార్థులతో హృదయపూర్వకంగా ఎలా మాట్లాడగలరు?

► మీ విద్యార్థుల కోసం మీరు ఉపయోగించే ప్రేరణ ప్రేరేపకాల జాబితా చేయండి. నేర్చుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల ద్వారా మీరు వారిని ఎలా ప్రేరేపిస్తారు?

► మీరు బోధించే తర్వాత క్లాసులో, విద్యార్థులను తర్వాత పాఠం కోసం సిద్ధపరచటానికి అస్సైన్మెంట్ ఇవ్వండి. అసైన్మెంట్, వాళ్లు చదవబోతున్న పాఠం గురించి వారి అవగాహన పెంచేలా చూడండి.

► యేసువలే బోధించడం అనే ఈ పాఠం ముగిస్తుండగా, మీ విద్యార్థులు అనుసరించకూడని గుణాలు మీలో ఏమైనా ఉంటే చూపించమని దేవుని అడగండి. మీ విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకున్నప్పుడు, వాళ్ల జీవితాల్లో దేవుని స్వభావం ప్రతిబింబించడం చూడగలుగునట్లు మీ జీవితాలను మార్చుకోవడానికి అవసరమైన మార్పు చేసుకోవడానికి కృపనివ్వమని దేవునిని అడగండి.